
# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 69 EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 9 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 69, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 9 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-


## భారత్‌ని భయపెడుతున్న ఎల్‌నినో

ముంబై- ప్రభాత సూర్యుడు




పసిఫిక్ మహా సముద్రంలో ఎల్‌నినో ఎఫెక్ట్ మొదలైనట్టు ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. ఏడేళ్ల తరవాత ఈ స్థాయిలో ప్రభావం కనిపించడం ఇదే తొలిసారి. ఈ ఎఫెక్ట్‌తో ప్రపంచవ్యాప్తంగా

మిగతా 2లో...

## ముందస్తు లోకసభ ఎన్నికలు ?



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

పార్లమెంట్‌కు ముందస్తు ఎన్నికలు వస్తాయని మళ్లీ విస్తృతమైన చర్చ ప్రారంభమయింది. వచ్చే నవంబర్, డిసెంబర్‌లోనే ఎన్నికలు నిర్వహించేందుకు బీజేపీ కసరత్తు చేస్తోందని ఢిల్లీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బీజేపీని ప్రక్షాళన చేయడం, కేంద్ర మంత్రి వర్గ విస్తరణను చేయనుండటం మాత్రమే ఎన్డీఏను కూడా బలోపేతం చేయడానికి ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారు. కొత్త పార్టీలను చేర్చుకుంటున్నారు. అందుకే మందస్తుకు మోదీ కూడా రెడీ అయ్యారా అన్న అనుమానాలు రాజకీయవర్గాల్లో ప్రారంభమ య్యాయి. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో ఒక్క రాజస్థాన్ లో మాత్రమే బీజేపీ పరిస్థితి మెరుగ్గా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ రాష్ట్రాల్లో

మిగతా 2లో...



# దేశాభివృద్ధిలో.. తెలంగాణ కీలకం..!

- రూ. 6,100 కోట్ల అభివృద్ధి పనులకు మోడీ శంకుస్థాపన
- 2024 నాటికి తెలంగాణాలో రెండు లక్షల కోట్లు ఖర్చు
- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రూ.720 కోట్లతో అభివృద్ధి
- కేసీఆర్ ప్రభుత్వం అవినీతితో కూరుకుపోయింది
- తెలంగాణలో 12 వర్సిటీల్లో ఉన్నత విద్యను తొక్కిపెట్టారు
- వరంగల్ బహిరంగ సభలో ప్రధానమంత్రి మోడీ





వరంగల్- ప్రభాత సూర్యుడు

తెలంగాణ ప్రజల బలమే భారతదేశ బలాన్ని పెంచుతుందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. అనంతరం హిందీలో ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణలో రూ. 6,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ఈరోజు శంకుస్థాపన చేశారు. అందులో రూ. 521 కోట్లు కాజీపేటలో నిర్మించనున్న వ్యాగన్ తయారీ పరిశ్రమకు రూ. 3,441 కోట్లు ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా వరంగల్- మంచిర్యాల జాతీయ రహదారి విస్తరణకు రూ. 2,147 కోట్లతో జగిత్యాల- కరీంనగర్- వరంగల్ ఇంటర్ కారిడార్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు అవుతుందని గుర్తు చేశారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకమైనది అంటూ కితాబు ఇచ్చారు. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనులను

మిగతా 2లో...

## 3 నెలల ముందుగానే జాబితాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. చివరి వరకూ కాకుండా ఈ సారి ముందుగానే అభ్యర్థుల ప్రటకన ఉంటుందని ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గాల వారీగా భట్టి నుంచి నివేదిక కోరి నట్లు సమాచారం. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర సక్సెస్ అవ్వడంతో రాహుల్ కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఖమ్మం సభ తరువాత గన్నవరం బయల్దేరిన రాహుల్ తనతో పాటుగా భట్టిని కారులో వెంట బెట్టుకెళ్లారు. ఆ సమయంలో రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపైన ఆరా తీసినట్లు సమాచారం. నేతల సమన్వయంపైనా భట్టితో చర్చించారు. రాహుల్ గాంధీ

మిగతా 2లో...

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలే ప్రధానం

- బీసీ బంధుపై కసరత్తు ప్రారంభించిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్లాన్..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీసీ బంధుపై బీఆర్ఎస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బీసీల ఓట్లు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానుండటంతో వారిని ఆకట్టుకునేందుకు ప్లాన్ చేస్తుంది. రాబోయే ఎన్నికల్లో ఎన్నికల అస్త్రంగా ఉపయోగించుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు బీసీలను దూరం చేయాలంటే ఇదొకటే మార్గమని భావిస్తున్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలు అన్నిపార్టీలకు కీలకం కానున్నాయి. విపక్షాలు ఉనికి కోసం, అధికారంకోసం సర్వశక్తులు ఒడ్డేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. బీఆర్ఎస్ సైతం మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే గులాబీ బాస్ దూకుడు పెంచారు. పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా బీసీలను ఆకట్టుకునే ప్లాన్ చేస్తున్నారు. దళితబంధుతో బీసీలు గుర్రుగా ఉన్నారు. బీసీబంధు డిమాండ్ సైతం తెరమీదకు వచ్చింది.అయితే ముందుస్తుగా లక్షసాయాన్ని తెరమీదకు తెచ్చిన కేసీఆర్.. మొదటగా కేవలం 14 కులాలవారికే సాయమని ప్రకటించడంతో మిగతా కులాలు సైతం ఆగ్రహంతో ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను డిసైడ్ చేసేది బీసీలు కావడంతో వారికి గాలం వేసే పనిలో గులాబీ బాస్ నిమగ్నమయ్యారు. అందులో బాగంగానే బీసీబంధును తెచ్చేందుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. లబ్దిదారుల ఎంపిక ఎలా?

మిగతా 3 లో...

## మోడీ పర్యటన మొత్తం ఆత్మవంచన, పరనింద

- మంత్రి కేటీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ప్రధానమంత్రి మోడీ పర్యటన మెత్తం ఆత్మ వంచన, పరనింద అన్న తీరుగా కొన సాగిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కే తా ర క రా మా రా వు అన్నారు. ప్రధానమంత్రి ప్రస్తావించిన అభివృద్ధి కార్యక్రమాల నుంచి మొదలుకొని తన ప్రసంగం మొత్తం అసత్యాలతో కొనసాగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేవలం ఇక్కడి ప్రభుత్వం పైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం

మిగతా 3లో...

## తెలంగాణ ప్రజలే కల్వకుంట్ల కుటుంబాన్ని బహిష్కరిస్తారు

- చేతగాని అవినీతి పార్టీ బీఆర్ఎస్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు
- కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

వరంగల్- ప్రభాత సూర్యుడు



వరంగల్ వచ్చి అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బహిష్కరించే సమయం ఎంతో దూరంలో లేదని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. వచ్చే నాలుగు నెలల తర్వాత అధికార బీఆర్ఎస్‌ను ఫామ్ హౌజ్ కే పరిమితం చేయడం ఖాయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వరంగల్ పర్యటన సందర్భంగా కాకతీయ విశ్వవి ద్యాలయం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో

మిగతా 2లో...

## కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

- తెలంగాణలో కాషాయ రాజ్యం స్థాపిస్తాం
- పార్టీ నాకు ఎన్నో అవకాశాలిచ్చింది
- బీజేపీకి రుణపడి ఉంటా
- ఎంపీగా చేసిన కరీంనగర్ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా
- కేసీఆర్ కు ... మోదీ వస్తే జ్వరమొస్తది
- బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం
- మోదీ.... బండి మేనియాతో ఉర్రూతలూగిన ఓరుగల్లు బహిరంగ సభ

వరంగల్- ప్రభాత సూర్యుడు



బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ భావోద్వేగ ప్రసంగంతో యావత్ ప్రజలను ఆకట్టుకున్నారు. మాట్లాడింది 5 నిమిషాలే అయినా... నోటి నుండి వచ్చిన ప్రతి పదాన్ని బహిరంగ సభలో ఉన్న ప్రతి ఒక్కరూ చప్పట్లు కొడుతూ ఆస్వాదించారు. సాధారణ కార్యకర్తగా ఉన్న తనకు ఎన్నో అవకాశాలిచ్చిన బీజేపీకి జీవితాంతం రుణపడి ఉంటానని ప్రకటిస్తూ... పార్టీపట్ల తనకున్న నిబద్దతను చాటుకున్నారు. అదే

మిగతా 3లో...

## మోడీ పర్యటన వల్ల ఒరిగిందేమి లేదు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మోడీ పర్యటన వల్ల తెలంగాణకు ఉపయోగం లేదని సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని అన్నారు. మోడీ పర్యటన వల్ల తెలంగాణకు ఉప యోగం లేదన్నారు. తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్నారు ఃఖీూ సర్కార్ పై ఏమి చర్యలు తీసు కున్నారు? అని ప్రశ్నించారు. చర్యలు తీసుకోలేదని అంటే మోడీ అసమర్థుడు అనే కదా? అని కీలక వ్యాఖ్యలు

మిగతా 2లో...

## తెలంగాణ ప్రజలే కల్వకుంట్ల కుటుంబాన్ని హిష్కరిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అవినీతి గురించి అర్థమైందని.. అందుకే అధికార పార్టీలో భయం పట్టుకుందన్నారు. త్వరలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంపూర్ణంగా బీఆర్ఎస్ను బహిష్కరించబోతున్నాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే అని కొందరు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్తో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్న పార్టీ కాంగ్రెస్ అని రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తమ పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్లకు భవిష్యత్ లేదన్న ఆయన ఈ రెండు పార్టీల నిర్లక్ష్యం కారణంగానే ఇన్నాళ్లూ తెలంగాణ అన్యాయానికి గురైందని అన్నారు. మజ్లీస్ పార్టీ తో కలిసి గుండాయిజం, రౌడీయిజాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచి పోషిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ను ఓడించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అసెంబ్లీ వేదికగా అబద్ధాలతో లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వనందుకు..ఎంసెట్ పేపర్, పదోతరగతి పేపర్ లీక్, ుాఖూఅ పేపర్ లీక్ లను ఆపనందుకు.. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణను మరిచిపోయినందుకు.. పోలీసుల రిక్రూట్మెంట్ జరపనందుకు.. 9 ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనందుకు..నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు.. తెలంగాణ యువత బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారు. దళితబంధు పేరుతో పార్టీ కార్యకర్తలకు దోచి పెడుతున్నందుకు.. ఎస్సీ వర్గీకరణను అటకెక్కించినందుకు.. దళితులు బీఆర్ఎస్ను బహిష్కరిస్తారన్నారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లను ఫైళ్లకే పరిమితం చేసినందుకు.. గిరిజనులు, రైతు రుణమాఫీ చేయనందుకు, ఉచితంగా ఇస్తామన్న యూరియా ఇవ్వనందుకు, ధరణి పేరుతో ఇబ్బందులు పెడుతున్నందుకు కల్వకుంట్ల కుటుంబాన్ని, ఆ పార్టీ బహిష్కరించేందుకు రైతులు సిద్ధంగాఉన్నారని కిషన్ రెడ్డి అన్నారు. నిజాం షుగర్స్, బిల్ట్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ఓట్లేయించుకుని ఇప్పుడు మోసం చేసినందుకు కార్మికులు.. పాతబస్తీని ఇస్తాంబుల్గా, హైదరాబాద్ను డాలస్గా మారుస్తానని చెప్పి చేయనందుకు.. ఇలా ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయనందుకు.. తెలంగాణ ప్రజలే కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తారని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించపోయినా.. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకే.. మోదీ పర్యటను బహిష్కరించారా? అని ఆయన ప్రశ్నించారు. మోదీ రాకతో కేసీఆర్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని.. తెలంగాణ అభివృద్ధి చెందడం ఇష్టం లేకే.. ఇలాంటి చవకబారు ప్రకటను చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై కిషన్ రెడ్డి మండిపడ్డారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని.. కల్వకుంట్ల కుటుంబం అవినీతిపై ప్రజలు విసిగి పోయారని.. వీరిని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తూ.. ఫామ్హౌజ్ కే పరిమితం చేసే రోజులు ఎంతో దూరంలో లేవని కిషన్ రెడ్డి అన్నారు.

అంతకుముందు.. జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభలోనూ కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. ఎన్నో ఏళ్ల కల అయిన రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ను, రైల్వే పీరియాడిక్ ఓవర్హాలింగ్ వర్క్షాప్ను రూ. 521 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన మోదీకి సమస్త తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం.. ఎప్పుడు అడిగినా.. అన్నిరకాలుగా అండగా నిలుస్తోందన్నారు. రూ.5,588 కోట్ల వ్యయంతో చేపడుతున్న రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ద్వారా వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల ప్రజలకు సౌకర్యంగా ఉండటంతోపాటుగా.. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. రాష్ట్రంలో మరెన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు కేంద్రం అండగా నిలుస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మోడీ పర్యటన వల్ల ఒరిగిందేమి లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. బీఆర్ఎస్, బీజేపీ లు ఒప్పందములో భాగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారని భట్టి విక్రమార్క అన్నారు. సంజయ్ కేటీఆర్ ఢిల్లీ వెళ్లి వరంగల్లో జరిగిన బీజేపీ సమావేశంలో డీల్పై చర్చించిన తర్వాతే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్రెడ్డిని నియమించారని అన్నారు. రాహుల్ తమ నాయకుడని.. ఆయన్ని ఏ హోదాలోవస్తారని ప్రశ్నించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ, కేసీఆర్ కలిసి దేశ, రాష్ట్ర వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. కోట్లకు పడగలెత్తిన తెలంగాణకు న్యాయం చేయలేకపోయారన్నారని తెలిపారు.ప్రజల సంక్షేమానికి అడ్డుగా ఉన్న వారిని తొలగించాలన్నారు. పెట్టుబడిదారీ బీజేపీ, భూస్వామ్య బీఆర్ఎస్లను తెలంగాణ నుంచి తరిమి కొట్టాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని భావిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఏది దక్కుతుందో అది పాలకులకే చెందుతుందని ప్రజలు గుర్తించారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మరోవైపు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు, సిటీ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పంజాగుట్ట సర్కిల్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద జరిగే జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గాంధీభవన్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సీఎల్పీ కార్యాలయంలో జరిగే వైఎస్ఆర్ జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీతోపాటు కేంద్రమంత్రులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. దేశాభివృద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందన్నారు ప్రధానమంత్రి. ఇది దేశానికి స్వర్ణయుగమని అభివర్ణించారు. ఆరు వేలకోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. దేశాభివృద్ధి కోసం శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నామని అభిప్రాయపడ్డారు. అనేక ఆర్థిక కారిడార్లను పూర్తి చేసుకుంటున్నాం. హైవేలు, ఎక్స్ప్రెస్వేలు, ఇండస్ట్రీయల్ ఎకనామిక్ కారిడార్లు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో ముఖ్య చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలున్నాయని గుర్తు చేశారు. కరీంనగర్ గ్రానైట్ పరిశ్రమకు కేంద్రం సహకారం అందిస్తోందని తెలిపారు.అంతకు ముందు మాట్లాడిన నితిన్ గడ్కరీ.. 9 ఏళ్లలో మౌలిక సదుపాయ కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. గతిశక్తి యోజన ద్వారా చాలా మౌలిక ప్రాజెక్టులపై భారీగా ఖర్చు పెట్టామని తెలిపారు. తెలంగాణలోనే 1.10 లక్షలకోట్లు ఖర్చు అవుతున్నాయని పేర్కొన్నారు. 2024 నాటికి రెండు లక్షలకోట్లు ఖర్చు చేయబోతున్నట్టు తెలిపారు. నాగ్పూర్ విజయవాడ రహదారికి కూడా శంకుస్థాపన చేసినట్టుపేర్కొన్నారు. ఈ ఎక్స్ప్రెస్లో 400 కిలోమీటర్లు తెలంగాణలోనే ఉందని గుర్తు చేశారు గడ్కరీ. హైవేలతో వ్యాపార అభివృద్ధి జోరు పెరుగుతుందన్నారు. ఈ హైవేలతో ఎగుమతులు, దిగుమతుల పెరగనున్నాయి అన్నారు. ఉత్తరాదిని, దక్షిణాదిని జాతీయరహదారులతో పూర్తిగా అనుసంధానం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వేల అభివృద్ధి విషయంలో, మౌలిక వసతుల కల్పనలో అంకిత భావంతో పని చేస్తున్నామన్నారు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. తెలంగాణ ఏర్పడేనాటికి 2000 కిలోమీటర్లే జాతీయ రహదారులు ఉండేవని... 9 ఏళ్లలో మోదీ ప్రధాని అయ్యాక మరో 2500 కిలోమీటర్లు ఇచ్చామని తెలిపారు. 33 జిల్లాల్లో జాతీయ రహదార్లును పూర్తి చేశామన్నారు. సికింద్రబాద్ రైల్వేస్టేషన్ 720 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఎయిర్పోర్టు ఎలా ఉంటుందో దాన్ని ఆ విధంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీ ఎస్ ఏర్పాటు చేయబోతున్నారు. హైదరాబాద్ వరంగల్ వరకు సిమెంట్ రోడ్డును 1900 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. వరంగల్ నడిబొడ్డున 150 ఎకరాల్లో రైల్వే మ్యానిఫాక్చరింగ్ యూనిట్ వస్తోందని... ఇక్కడ రోజుకు ఏడు వ్యాగన్లు చొప్పున ఏడాదికి 2400 ఉత్పత్తి చేయబోతున్నారని వివరించారు. ఫస్ట్ ఫేజ్లో 500 కోట్ల పెట్టుబడు పెడుతున్నారని...ఇది పూర్తి అయితే 3000 ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు.

### అవినీతితో కేసీఆర్ ప్రభుత్వం

తెలంగాణలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. హనమకొండ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన బహబిరంగ సభలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. అవినీతి ఆరోపణలు లేని ప్రాజెక్టు తెలంగాణలో లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రోజూ నాలుగు పనులే చేస్తోందన్నారు మోదీ. ఉదయం నుంచి సాయంత్రం వరకు మోదీని తిట్టడం మొదటి పని అయితే... కుటుంబ పార్టీని పెంచి పోషించడం రెండో పనిగా చెప్పారు మోదీ. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం మూడో పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. నాల్గో పనిగా తెలంగాణను అవినీతిలో కూరుకుపోయేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య అభివృద్ధి కోసం ఒప్పందాలు జరిగేవి అన్నారు. ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య అవినీతి ఒప్పందాలు జరుగుతున్నాయని ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. ఇక్కడ అధికారంలో ఉన్న ప్రభుత్వం కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోందన్నారు మోదీ. అవన్నీ ఇప్పుడు బహిర్గతమయ్యాయని గుర్తు చేశారు. ఇప్పుడు వాటి నుంచి మైండ్ డైవర్ట్ చేయడానికి కొత్త వ్యూహాలు పన్నుతోందన్నారు అన్నారు. ఆ వ్యూహాల నుంచి ఆలోచనల నుంచి ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు మోదీ. కుటుంబ పార్టీల పాలనలో తెలంగాణ కూరుకుపోతుందని ఏనాడు అనుకోలేదన్నారు మోదీ. కుటుంబ పార్టీల డీఎన్ఏ మొత్తం అవినీతి మయమే అన్నారు. జనాల నమ్మకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం వమ్ముచేసిందన్నారు. 9 ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా పెద్ద పెద్ద మాటలు చెప్పారని ఎన్నో ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని అవన్నీ అబద్ధాలని ఇప్పుడు నిరూపిస్తున్నారని అన్నారు. టీఎస్పీఎస్సీ స్కామ్ గురించి అందరికీ తెలుసన్నారు. తెలంగాణలో 12 వర్సిటీల్లో ఉన్నత విద్యను తొక్కిపెట్టారన్నారు మోదీ. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ను అణిచివేస్తున్నారని ఆరోపించారు. వర్శిటీల్లో 3 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగులకు 3వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చారని అది ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ డెబ్రూమ్ ఇళ్ల ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయలకు రుణమాఫీ చేస్తామని చెప్పి అది కూడా చేయలేదన్నారు. తెలంగాణ గ్రామపంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు ఇస్తోందని తెలిపారు మోదీ. గ్రామీణాభివృద్ధి కోసం ఎన్నో పనులు కేంద్రం చేస్తోందన్నారు. గ్రామీణుల ఆదాయం పెంచేందుకు ఎన్నో చర్యలు చేపట్టామన్నారు. పప్పు ధాన్యాల ఎంఎస్పీ పెంచామన్నారు. దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేశాని వివరించారు. అందులో ఒకటి తెలంగాణకు కేటాయించామన్నారు. దళితులు, బలహీన వర్గాలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులపై సవతి తల్లి ప్రేమను చూపేవని...గిరిజన ప్రాంతాల అభివృద్ధి విషయంలో బీజేపీ సర్కారు ఆలోచనలు మార్చిందన్నారు మోదీ. అనేక ఏకలవ్య స్కూల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పత్తా లేకుండా చేస్తామన్నారు మోదీ. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతూ సభకు వచ్చిన వారితో నినాదాలు చేయించారు.

# ముందస్తు లోకసభ ఎన్నికలు ?

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలు వచ్చిన తర్వాత మూడు నెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. సార్వత్రిక ఎన్నికల తొలి విడత పోలింగ్ మార్చిమొదటి వారంలోనే ఉంటుంది. ఆయా రాష్ట్రాల్లో వ్యతిరేక ఫలితాలు వస్తే.. సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం పడు తుందేమోనన్న ఆందోళన బీజేపీ వర్గాల్లో ఉంది. కర్ణాటక ఎన్నికల్లో వచ్చిన ఫలితాల తర్వాత మోదీ అజేయుడు కాదన్న అభిప్రాయాన్ని విపక్ష పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఏడాది చివరిలో జరగనున్న రాష్ట్రాల ఎన్నికల్లో ఓడిపోతే? మోదీ మానియా అనేది అసలు లేదన్న అభిప్రాయం అంతటా వ్యాపిస్తుంది. మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, రాజస్థాన్లలో కాంగ్రెస్తో బీజేపీ ముఖాముఖి పోరాడుతోంది. తెలంగాణలో త్రిముఖ పోటీ ఉంది. కానీ అక్కడ ఇటీవల పరిణామాలు బీజేపీకి ఇబ్బందికరంగా మారాయి. ముఖాముఖి పోరులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే? ఆ పార్టీ అనూహ్యంగా పుంజుకుంటుంది. ఇప్పటికే కర్ణాటక ఇచ్చిన ఊపు ఉంది. ఇది బీజేపీకి ఇబ్బందికర పరిణామమే. అదే సమ యంలో ప్రాంతీయ పార్టీలు కూడా బలం పెంచు కుంటున్నాయి. దక్షిణాదిలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే కీలకంగా ఉన్నాయి. ఈ పార్టీలన్నీ సంప్రదాయంగా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఓ వైపు కాంగ్రెస్ పుంజుకుని.. ఈ ప్రాంతీయ పార్టీలు కూ డా.. అండగా నిలిస్తే.. బీజేపీకి ఇబ్బందికర పరిణామమే. పైగా ఇటీవల ప్రాంతీయ పార్టీలన్నీ కూటమిగా మారుతు న్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఇప్పటి వరకు ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యేందుకు ప్రయత్ని స్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితులను అంచనా వేసుకుని.. సిద్ధాంతాల ప్రాతిపదికగా అందరూ ఒకే వేదికపైకి రావడానికి కొంత సమయం పడుతుంది. పట్నాలో ఓ సమావేశం అయింది. బెంగళూరులో రెండో సమావేశం కోసం ప్రయత్నిస్తున్నారు. విపక్ష పార్టీలన్నీ ఓ కూటమిగా మారే ప్రయత్నాల్లోఉండగానే.. ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన బీజేపీ చేస్తున్నట్లు సమాచారం. అలా చేయడం వల్ల ఎవరికి వారు పోటీ చేసి.. ఓట్లు చీలిపోయి.. లాభం పొందుతామని బీజేపీ భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీని ఇప్పుడు నిధుల సమస్య పట్టి పీడిస్తోంది. కాంగ్రెస్ పార్టీ రేసులోకి వచ్చినట్లు అనిపిస్తే.. ఆ పార్టీకి విరాళాలు వస్తాయి. ఇది బీజేపీకి చిక్కులు తెచ్చి పెట్టే అంశమే. అందుకే.. ఎన్నికల ఖర్చులు తగ్గించడానికి జమిలీ ఎన్నికలకు వెళ్తున్నామని.. ఆ దిశగా తొలి అడు గు వేస్తున్నామని బీజేపీ చెప్పుకునే అవకాశం ఉంది. ఈ దిశగా కేంద్రం ప్రయత్నిస్తుందా లేదా అన్నది మాత్రం ఓ వారం రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# 3 నెలల ముందుగానే జాబితాలు

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా తెలంగాణలో కాంగ్రెస్ పరిణామాలపై ఆరా తీస్తున్నారు. కర్ణాటక తరువాత తెలంగాణలో అధికారం దక్కించుకోవాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తుంది. ఈ సమయంలో ఎక్కడా ఏ విషయంలోనూ ఉపేక్షించకూడదని రాహుల్ నిర్ణయించినట్లు కనిపిస్తోంది. పీపుల్స్ మార్చ్ యాత్ర ద్వారా భట్టి పడ్డ కష్టాన్ని రాహుల్ గుర్తించారు. తన సుదీర్ఘ యాత్ర ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపటంతో పాటుగా పేదల వద్దకు పార్టీని తీసుకు వెళ్లటం, వారి సమస్యల పట్ల స్పందించటం పార్టీకి సానుకూలంగా మారిందని అధిష్ఠానం విశ్వసించినట్లు తెలుస్తోంది. ఖమ్మం సభ ముగిసిన తరువాత భట్టిని తనతో పాటుగా తీసుకెళ్లిన రాహుల్ కీలక మంతనాలు చేసినట్లు సమాచారం. రాహుల్ కారులోనే భట్టికి పార్టీ వ్యూహాలపైన కీలక సూచనలు చేశారని తెలుస్తోంది. ఎన్నికల మేనిఫెస్టో, అభ్యర్థుల ఎంపిక కీలకం కావటంతో వీటి పైన భట్టి అభిప్రాయాలను కోరినట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న పరిస్థితులను వివరించిన భట్టి విక్రమార్క.. టికెట్ల ఖరారు పైన తన అభిప్రాయాలను వివరించారని తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా..సామాజిక వర్గాల సమీకరణాలు దెబ్బతినకుండా పూర్తి అంచనాలతో నివేదిక కోరినట్లు సమాచారం. అభ్యర్థి ఎవరైనా గెలుపే ప్రామాణికం కావాలని భట్టి, రాహుల్ మంతనాల్లో నిర్ణయించారు. మొత్తం నియోజకవర్గాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిస్థితులు..అభ్యర్థుల ఎంపికలో ఆయా నియోజకవర్గాల్లో తీసుకోవాల్సిన అంశాల పైన నివేదిక కోరినట్లు సమాచారం. దీంతో, భట్టికి రాహుల్ కీలక బాధ్యతలు అప్పగించినట్లైంది.ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో టికెట్లు ఖరారు చేయటంతో ప్రతీ సారి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సారి ఎన్నికలకు ముందుగానే క్లారిటీ ఉన్న నియోజకవర్గాల్లో వచ్చే నెలలోనే టికెట్లు ఖరారు చేసే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. పోటీ ఉన్న నియోజకవర్గాల్లోనూ అన్ని సమీకరణాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు మూడు నెలల ముందుగానే టికెట్లు ఖరారు చేసేందుకు రాహుల్ గాంధీ నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం. దీని ద్వారా చివరి నిమిషంలో సీట్ల కోసం వివాదాలు నివారించవచ్చని, అభ్యర్థుల ప్రచారానికి సమయం ఎక్కువగా ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు. ఈ సమయంలో భట్టి నుంచి రాహుల్ నివేదిక కోరటంతో అభ్యర్థుల ఎంపికలో భట్టి విక్రమార్క చేసే సూచనలు, ఇచ్చే నివేదిక పార్టీ అభ్యర్థుల ఖరారులో కీలకంగా మారనుందని సమాచారం.

## భారత్ని భయపెడుతున్న ఎల్నినో

(మొదటి పేజీ తరువాయి)

పలు దేశాల్లో ఉష్ణోగ్రతలు అధికమయ్యే ప్రమాదముంది. ఈ ఏడాదిలో వచ్చే ఆర్నెల్ల పాటు ఈ ఇంపాక్ట్ కొనసాగుతుందని చిఓూ స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్తో అంతర్జాతీయంగా ఉన్న వాతావరణ నిపుణులు అలెర్ట్ అయ్యారు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. చిఓూ ఇచ్చిన హెచ్చరికల ఆధారంగా అన్ని దేశాలూ అప్రమత్తం అవ్వాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రభావం చూపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాధారణంగా ప్రతి 2-7 ఏళ్లకు ఎల్నినో ప్రభావం కనిపిస్తూ ఉంటుంది. దాదాపు 9-12 నెలల పాటు ఆ ప్రభావం కొనసాగుతుంది. వాతావరణ మార్పుల కారణంగా ఇదంతా సహజమే అయినా...ఈ సారి ఈ ప్రభావం మరీ తీవ్రంగా ఉండనుంది. వచ్చే ఐదేళ్లలో చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని చిఓూ అంచనా వేసింది. 2016లో ఎల్ నినో చూపించిన ప్రభావం కన్నా ఇది ఎక్కువగా ఉంటుందని తెలిపింది. 2023-27 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఉష్ణోగ్రతల కన్నా కనీసం 1.5 డిగ్రీల మేర అధికంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆ తరవాత కూడా ఇవే టెంపరేచర్స్ కొనసాగుతుండొచ్చని చిఓూ సైంటిస్ట్లు చెబుతున్నారు. చిఓూ లెక్కల ప్రకారం...2016లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సౌత్ అమెరికా, సౌతర్న్ యూఎస్, మధ్య ఆసియా ప్రాంతాల్లో ఎన్ నినో ప్రభావం కనిపించనుంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియాతో పాటు దక్షిణాసియా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కరవు సంభవించే ప్రమాదముంది. ఇండియాపై కూడా దీని ఇంపాక్ట్ గట్టిగానే ఉండేలా ఉంది. ఇప్పటికే నైరుతి రుతు పవనాలు ఆలస్యం కాగా...ఎల్నినో కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు. కరవు సంభవించే దేశాల లిస్ట్లో భారత్ కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు ఓ కారణముంది. ఎల్నినో ప్రభావం వల్ల సముద్రాలు వేడెక్కుతాయి. ఫలితంగా...నైరుతి రుతు పవనాల కదలిక కాస్త తగ్గిపోతుంది. అది నేరుగా వర్షపాతంపై ప్రభావం చూపిస్తుంది. వర్షాలు సరిగ్గా కురవక పంటల దిగుబడి తగ్గిపోతుంది. ఇటీవల భారీ వర్షాలు కురిసి కూరగాయల సాగు తీవ్రంగా దెబ్బతింది. ధరలు ఆకాశాన్నంటాయి. ఇక రానున్న రోజుల్లో కరవు వచ్చినా...ఇదే పరిస్థితి తలెత్తుతుంది. మరి కొన్ని రోజుల పాటు కూరగాయల ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2001-20 మధ్య కాలంలో దాదాపు నాలుగు సార్లు ఎల్నినో కారణంగా కరవు సంభవించింది. ఆయా సంవత్సరాల్లో పంట దిగుబడి తగ్గిపోయింది. మళ్లీ అలాంటి పరిస్థితులే తలెత్తే ప్రమాదముందని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరిస్తోంది. దీన్ని ఎదుర్కొనేందుకు అన్ని దేశాలూ సిద్ధంగా ఉండాలని సూచించింది.

## రాబోయే అసెంబ్లీ

# ఎన్నికల్లో బీసీలే ప్రధానం

(మొదటిపేజీ తరువాయి)

మార్గదర్శకాలు ఏలా ఉండాలి? అనేదానిపై సమాలోచన చేస్తున్నట్లు సమాచారం.5 లక్షలా.. 10 లక్షలా..దళితబంధు పథకం లబ్దిదారులకు ప్రభుత్వం 10 లక్షలు అందజేస్తుంది. అయితే బీసీలు రాష్ట్ర జనాభాలో 50 శాతానికిపైగా ఉండటంతో వారికి ఆస్థాయిలో అందజేస్తే ఎంతఖర్చు చేయాల్సి ఉంటుందనేది బేరీజు వేస్తున్నట్లు సమాచారం. ఎక్కువ మందికి ఇవ్వాలంటే బీసీబంధును 10 లక్షలు కాకుండా 5లక్షలు అందజేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేసీఆర్ చర్చిస్తున్నారు. బడ్జెట్‌లో ఎంత కేటాయించాలి.. బీసీలోని ఏయే కులాలకు కేటాయించాలనేదానిపై సైతం పలువురు నిపుణులతో చర్చించినట్లు సమాచారం.మార్గాల అన్వేషణఇప్పటికే ఒకవైపు దళితబంధును పూర్తిస్థాయిలో అమలు చేయడంలో సర్కార్ జాప్యం చేస్తుంది. ఈ తరుణంలోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీబంధుపై కసరత్తును ప్రారంభించడంతో ఈ పథకానికి ఆదాయమార్గాల అన్వేషణపై దృష్టిసారించింది. ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడా ఉన్నాయి.. వాటిని అమ్మితే వచ్చే ఆదాయం ఎంత..? విపక్షాలకు ఎన్నికల అస్త్రం కాకుండా ఎలా విక్రయించాలనేదానిపై కేసీఆర్ మంతనాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అన్ని సవ్యంగానే జరిగితే బీసీలకు బీసీబంధు వచ్చినట్లే.కాంగ్రెస్, బీజేపీలో రెడ్డి నాయకత్వంబీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో అదే ఎన్నికలకు అస్త్రంగా కేసీఆర్ భావిస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గాలతో బీసీలకు న్యాయం జరుగదని బీఆర్ఎస్‌తోనే సాధ్యమనే అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లోని బీసీల పరిస్థితిపై ఆ పార్టీ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాట్ కామెంట్స్ చేశారు. ఇతర పార్టీలలో బీసీలు ఎలా గెలవగలుగుతున్నారు?.. కాంగ్రెస్ పార్టీలో ఎందుకు గెలవలేక పోతున్నారని ప్రశ్నించారు.అత్యధిక శాతం కలిగిన బీసీలకు రాజకీయ కోణంలో అవకాశాలు కల్పించాలన్నారు. బీసీలను విస్మరిస్తే.. ఏ రాజకీయ పార్టీకి అయినా మనుగడ కష్టమన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఎందుకు బీసీలకు విశ్వాసం కలిగించలేకపోతుందో.. కాంగ్రెస్ అధినాయకత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. పొన్నాల వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.ఇదిలా ఉంటే బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఎన్నికలకు ముందు మార్చడం చర్చకు దారితీసింది. బీసీని కాదని రెడ్డికి అప్పగించడంలో ఆంతర్యమేంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీంతో ఆ పార్టీకి సైతం బీసీలు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీసీలకు బీఆర్ఎస్ దగ్గరయ్యేందుకు ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే బీసీ బంధుతో ఆ వర్గాలను ఆకర్షించి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని కేసీఆర్ భావిస్తున్నారు.

# కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో 140 కోట్ల మంది ప్రజలకు భరోసా ఇస్తూ ప్రపంచమే ది బాస్ అంటూ కొనియాడే ప్రధాని నరేంద్రమోదీ భుజం తడితే ఎట్లుంటదో... తన భుజాన్ని అడిగితే తెలుస్తోందంటూ వ్యాఖ్యానించారు. మోదీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ధీటుగా ప్రతిస్పందించారు. 6 వేల 100 కోట్ల రూపాయల నిధులను తెలంగాణకు తెస్తున్నందుకు మోదీ వచ్చారు.. వరంగల్ కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెస్తున్నందుకు వచ్చారు. స్మార్ట్ సిటీ నిధులు ఇచ్చినందుకు... కేఎంసీ ఆసుపత్రికి నిధులు మంజూరు చేసినందుకు, టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నందుకు వచ్చారు"అంటూ వ్యాఖ్యానించారు. మరి సీఎం ఇక్కడికి ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజలపట్ల చిత్తశుద్ధి, అభివృద్ధి పట్ల కాంక్ష ఉంటే ఇక్కడికి వచ్చి మోదీని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. మోదీ వద్దకు రావడానికి కేసీఆర్ కు ముఖం చెల్లడం లేదని, ఆయనను చూస్తేనే కేసీఆర్ కు జ్వరం వస్తుందని ఎద్దేవా చేశారు. మోదీ ది బాస్.... ప్రపంచమే పాదాభివందనం చేస్తున్న మహానుభావుడు ఈ ఓరుగల్లు గడ్డపై అడుగుపెట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి స్వాగతం. 6 వేల 100 కోట్ల నిధులుతో అభివృద్ధి పనులకు ముఖ్యంగా కరీంనగర్ ?వరంగల్ జాతీయ రహదారుల పనులు ప్రారంభించేందుకు వచ్చిన మోదీకి ధన్యవాదాలు. కొంతమంది ఏ ముఖం పెట్టుకుని మోదీ వచ్చారని అడుగుతున్నారు... 6 వేల 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభించేందుకు వచ్చారు... రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కేఎంసీ ఆసుపత్రికి నిధులు మంజూరు చేస్తూ వచ్చారు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు వచ్చారు... స్మార్ట్ సిటీ నిధులిచ్చినందుకు వచ్చారని అన్నారు. కేసీఆర్.....మోదీ నీ దోస్త్ అన్నవ్ కదా? నువ్వెందుకు రాలేదు? రావడానికి నీకు ముఖం లేదు... నీకు నిజంగా ప్రజల పట్ల ప్రేమ, అభివృద్ధి ఉంటే ఇక్కడికి రావాలి కదా... మోదీ వస్తే కేసీఆర్ కు కోవిడ్ వస్తది... బిజీ అయితడు. నరేంద్రమోదీకి ప్రజలంతా లేచి చప్పట్లు కొట్టాలి...(అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు)... మీరు జై మోదీ అనే నినాదాలతో కేసీఆర్ చెవుల నుండి రక్తం కారాలని అన్నారు.సాధారణ కార్యకర్తగా ఉన్న నన్ను అర్బన్ డైరెక్టర్ గా, కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశమిచ్చిన బీజేపీకి రుణపడి ఉంటా...శిరస్సు వంచి దండాలు పెడుతున్నానని అన్నారు.

# ప్రధాని మోదీపై ఫైర్ అయిన మంత్రి హరీష్ రావు

మెదక్ – ప్రభాతసూర్యుడు : మోడీ ప్రభుత్వం మా పథకాలను కాపీ కొట్టింది. తెలంగాణ ప్రభుత్వం పెట్టిన ప్రతి పథకం పేరు మార్చి కాపీ కొట్టారు. మేం పని మంచిగా చేయకపోతే ఎందుకు మా పథకాలను కాపీ కొట్టారు..ఎందుకు ఢిల్లీలో అవార్డులు ఇస్తున్నారని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ప్రధాని మోడీ అంటున్నారు పెట్టుబడులు తెలంగాణ కు వస్తున్నాయి అని. పెట్టుబడులు వస్తున్నాయి అంటే కేసీఆర్ గొప్పతనం. మీరు ఎం చేశారు. ఎవరు రాష్ట్రానికి వచ్చిన కేసీఆర్ ని తిడుతున్నారు. కాంగ్రెస్, బిజెపి కేసీఆర్ ని తిట్టుతున్నారు. మొన్న రాహుల్ వచ్చినా, ఈ రోజు మూడి వచ్చినా తిట్టుడే పని అని అన్నారు. ఢిల్లీలో అవార్డులు ఇచ్చి గల్లీలో తిడుతున్నారు. మీకు ఈడీలు, సీబీఐ లు అండగా ఉండవచ్చు. మాకు తెలంగాణ ప్రజలు అండగా ఉంటారు. తెలంగాణ కి చాలా నిధులు ఇచ్చాము అని ప్రధాని అంటున్నారు. మీరు డబ్బులు ఇవ్వలేదు..మాకు రావాల్సిన నిధులు ఆపారు. మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే నిజంగా మాకు రావాల్సిన డబ్బులు ఇవ్వండి. నీతి అయోగ్ చెప్పినా డబ్బులు ఇవ్వలేదు. బావుల కాడా మీటర్లు పెట్టాలేదనీ 21 వేల కోట్లు ఆపింది మీరు. తెలంగాణ అభివృద్ధి ని మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుంది.

# కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : ఎప్పటి నుంచో వేచి చూస్తున్న నిర్మాణానికి తాజాగా కేంద్ర సర్కారు ఆమోదించింది. ఇరు తెలుగు రాష్ట్రాలను కలిపి నిర్మించాలనుకున్న వంతెన నిర్మాణానికి కేంద్రం అనుమతించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సోమశిల వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన (ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి ) నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. జాతీయ రహదారుల సంస్థ రూపొందించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్– డీపీఆర్ ను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తాజాగా ఆమోదం తెలిపింది.ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ.1,519.47 కోట్లు ఖర్చు చేయాలని కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. బ్రిడ్జి నిర్మాణానికి రూ.1,082.56 కోట్లు, పర్యాటక అభివృద్ధి పనులకు మరో రూ.436.91 కోట్లు కేటాయిస్తూ నిర్ణయాన్ని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని కల్వకుర్తి నుంచి సోమశిల వరకు మొత్తంగా 79.3 కిలో మీటర్ల మేర రెండు వరుసల రహదారి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.886.69 కోట్లు కేటాయించింది. దీనిపై కాంట్రాక్టర్లతో రోడ్లు భవనాల శాఖ ఇప్పటికే ఒప్పందం చేసుకుంది. ఈ ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. కృష్ణా నదిపై తెలంగాణలోని సోమశిల, ఆంధ్రప్రదేశ్ లోని సిద్ధేశ్వరం గుట్టల మధ్య 1.08 కిలో మీటర్ల మేరకు ఈ ఐకానిక్ హైబ్రిడ్ కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దేశంలో ఇప్పటికే ఉన్న తీగల వంతెనల కన్నా మెరుగ్గా ఈ కేబుల్ బ్రిడ్జిని నిర్మించేందుకు పలు నమూనాలను కేంద్రం పరిశీలించింది. అందులో నుంచి ఒకదాన్ని ఎంచుకుని ఆ తరహాలో బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం ఇచ్చింది. ఈ మార్గానికి ఇప్పటికే జాతీయ రహదారి నంబర్ కేటాయించింది కూడా. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక విభాగం కూడా ఏర్పాటు చేసింది కేంద్ర సర్కారు. వంతెన నిర్మాణ పనులను జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటుంది. టెండర్లు ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులకు సంస్థ ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది. వంతెన నిర్మాణంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70–80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉంది. చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమస అడవి, ఎత్తైన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని తెలిపారు. తెలంగాణ వైపున లలితాసోమేశ్వర ఆలయం, ఆంధ్రప్రదేశ్ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని అన్నారు. కృష్ణానదిపై నిర్మించే వంతెనపై పాదచారులు నడిచేందుకు పొడవైన గ్లాస్ వాక్‌వే కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. గ్లాస్ వాక్ వేతో నిర్మితం కానుండటంతో పర్యాటకంగా ఈ మార్గం టూరిస్ట్ డెస్టినేషన్ అవుతుందని అధికారులు అంటున్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి

# త్వరలో టెట్ నోటిఫికేషన్

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :

త్వరలో టెట్ నోటిఫికేషన్ రాబోతుంది. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నడుస్తోంది. అయితే డీఎస్సీపై ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి అప్డేట్ లేదు. గతేడాది టెట్ పరీక్ష నిర్వహించిన విద్యాశాఖ... వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తుందని అంతా భావించారు. కానీ ఇప్పటి వరకు ప్రకటన జారీ కాలేదు. ఇప్పటికే టెట్ పరీక్ష నిర్వహించి... ఏడాది పూర్తి అయింది. ఈ నేపథ్యంలో మరోసారి టెట్ నోటిఫికేషన్ ఇస్తారా...? నేరుగా డీఎస్సీనే నిర్వహిస్తారా అన్న చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తెలంగాణ మంత్రివర్గ ఉప సంఘం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది. ఫలితంగా మరోసారి టెట్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపి కబురు చెప్పినట్లు అయింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వచ్చే అవకాశం ఉంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016 మే 22, 2017 జులై 23, 2022 జూన్ 12న టెట్ పరీక్షలు నిర్వహించారు. మరో నెలలో ఏడాది గడుస్తున్నందున మళ్లీ టెట్ జరపాల్సి ఉంటుంది. ఏడాది కాలంలో డీఈడీ, బీఈడీ ఉత్తీర్ణులైన వారు 20వేలకు పైగా ఉంటుంది. గత కొంత కాలంగా మరో టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్షను జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈసారి నిర్వహిం చబోయే పరీక్షకు కూడా దాదాపు 3 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం డీఎడ్, బీఎడ్ పాసైన వారు టెట్‌లో ఉత్తీర్ణులైతేనే ఉపాధ్యాయుల నియా మకానికి నిర్వహించే టీఆర్‌టీ పరీక్ష రాయడానికి అర్హులవుతారు. టెట్‌లో వచ్చిన మార్కులకు టీఆర్‌టీ ర్యాంకింగ్‌లో 20 శాతం వెయిటేజీ ఉన్నందున టెట్‌లో అత్యధిక మార్కులు దక్కించుకోవడానికి అభ్యర్థులు పోటీపడుతుంటారు. టెట్‌లో అర్హత లేకపోతే ఈ పరీక్షలకు హాజరుకాలేరు. పైగా టెట్ ఉత్తీర్ణత లేకపోతే ప్రైవేటు పాఠశాలల్లో కూడా బోధన చేయడానికి వీలుండదు.

రాష్ట్రంలో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులు 13 వేల వరకు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. విద్యాశాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలతో పాటు టీచర్ పోస్టుల భర్తీ, మన ఊరు–మన బడి పురోగతిపై చర్చిం చేందుకు మంత్రి వర్గ ఉపసంఘం శుక్రవారం భేటీ అయింది. విద్యా శాఖ మంత్రి సబితా ఇం ద్రారెడ్డి అధ్య క్షతన హైద రాబాద్‌లోని మర్రి చెన్నా ెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఖాళీల భర్తీకి జులై 6న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 2,858 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనున్నారు.

వీటిలో కాంట్రాక్ట్ పద్ధతిలో 527 మంది లెక్చరర్ పోస్టులను, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 341 పోస్టులను, హానరేరియం కింద 50 టీఎస్‌కేసీ ఫుల్ టైమ్ మెంటర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అదేవిధంగా 1,940 గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఈ పోస్టుల కాలపరిమితి వచ్చే ఏడాది మార్చి 31తో ముగియ నుందిటీచర్ల హేతు బద్ధీకరణ నేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దాదాపు 15 వేల వరకు టీచర్ ఉద్యోగాలకు సంబంధించి టీఆర్టీ నోటిఫికేషన్ రావొచ్చు. అయితే దీనిపై ఇప్పటికే పలుమార్లు ప్రకటనలు వచ్చినప్పటికీ? నోటిఫికేషన్లు జారీ కాలేదు. నిరుద్యోగులు కూడా భారీ సంఖ్యలో టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

# ఎమ్మెల్యేలకు దళిత బంధు టెన్షన్

నల్గొండ – ప్రభాత సూర్యుడు : ఇప్పుడున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ వచ్చే ఎన్నికల్లో అందరికీ టికెట్ ఇస్తం..ఇది ఒకటికి రెండు సార్లు పార్టీ మీటింగ్‌లలో తెలంగాణ సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పిన మాట. దీంతో అంతా అనుకున్నట్లు జరిగితే బాగుంటుంని అందరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు అనుకున్నారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో అది కూడా ప్రగతి భవన్ సర్కిల్ లో జరుగుతున్న ప్రచారం తో సిట్టింగ్ లలో మళ్ళీ టెన్షన్ పుట్టిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితులు మరీ ముఖ్యంగా.. దళిత బంధులాంటి ప్రతిష్టాత్మక స్కీమ్ లో ఎమ్మెల్యేల చేతివాటంపై సీఎం కేసీఆర్‌కు అందిన రిపోర్ట్స్ ను బట్టి 25 నుంచి 30 స్థానాల్లో సిట్టింగ్‌లను మార్చక తప్పదని ఆ పార్టీ ముఖ్య నేతలు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడ.. ఎవరికి టికెట్ ఇవ్వాలి..ఎవరికి టికెట్ ఇస్తే ఓడిపోతారో అనేది ఇప్పటికే ఒక బ్లూ ప్రింట్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆ బ్లూ ప్రింట్ ఆధారంగానే 25 నుంచి 30 స్థానాల్లో సిట్టింగ్ లను పక్కన పెట్టక తప్పదనే అంచనాకు ప్రగతి భవన్ పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాల వారీగా నాలుగైదు సర్వే రిపోర్ట్స్ ను బేరీజు వేసుకొని వీరికి టికెట్ మార్చక తప్పదని ప్రగతి భవన్ పెద్దలు ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.దానిలో భాగంగానే ప్రభుత్వ పథకాల్లో అవినీతి విష యాన్నీ ప్రస్తావించిన గులాబీ బాస్.. ఇదే రిపీట్ అయితే పార్టీ టిక్కెట్ కట్ చేయడమే కాదు పార్టీ నుండి సాగనంపడానికి కూడా వెనుకాడను అంటూ ఇటీవల హెచ్చరికలు చేయడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మరో వైపు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, వైస్ షర్మిల తదితర విపక్ష నేతలు దళిత బంధులో అక్రమాలపై సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను సుమోటా తీసుకోను విచారణ చెయ్యాలి అంటూ అప్పట్లో టార్గెట్ చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కనీసం నలుగురు సిట్టింగ్‌లు, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఇద్దరు, కరీంనగర్ జిల్లా లో ముగ్గురు, అదిలాబాద్ లో 3, రంగారెడ్డి 4, ఖమ్మం లో 3, నిజామాబాద్ 2, వరంగల్ లో 4, మెదక్ లో 4 సిట్టింగ్ లకు వచ్చే ఎన్నికల్లో టికెట్ కకట్ అనే వార్తలు జోరం దుకున్నాయి. అటు సోషల్ మీడియాలో పలు స్థానాల్లో అభ్యర్థుల మార్పు తథ్యమన్న ప్రచారం సిట్టింట్ ఎమ్మెల్యేల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఎన్నికలకు కొన్ని మాసాల ముందే అభ్యర్థులను ప్రకటించాలని సీఎం కేసీఆర్ డిసైడ్ అయ్యారని తెలుస్తుంది. ఇప్పటికే పలు స్థానాల్లో సిట్టింగ్‌ల పేర్లను మంత్రి కేటీఆర్ ప్రకటించినా.. టికెట్ దక్కని వారికి ముందే సమాచారం ఇచ్చే అవకాశం లేదని పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుకుంటున్నారు. టిక్కెట్ ఇవ్వడం లేదని హింట్ ఇస్తే వారు ఇతర పార్టీలకు జంప్ అయ్యే అవకాశం ఉండటంతో ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ పెద్దలు భావిస్తున్నారు.అయితే సిట్టింగ్‌లకు టిక్కెట్ కోతలపై సీఎం కేసీఆర్ ఫిక్స్ అయ్యారు కాబట్టే మొన్నటి సమావేశంలో దళిత బంధు స్కీమ్‌లో పార్టీ ఎమ్మెల్యేల చేతివాటంపై ఓపన్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. కేవలం కామెంట్స్ మాత్రమే కాదు.. ఎవరు ఎంత వాసులు చేశారన్న జాబితా కూడా గులాబీ బాస్ టేబుల్ ముందు ఉన్నట్టు కీలక సమాచారం. మొతా నికి ఈ వార్తలతో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో వణుకు మొదలయ్యింది. సొంతంగా సర్వే లు చేయిం చుకొని.. నియోజక వర్గాల్లో పరిస్థితి ని సరిదిద్దుకునే ప్రయత్నం సిట్టింగ్ లు చేస్తున్నారు. మరో వైపు దళిత బంధు పథకంలో వసూళ్లపై పార్టీ బాస్ గరం గరం అవ్వడంతో టికెట్ వస్తుందా లేదా అనే టెన్షన్ పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తప్పడం లేదు.

# మోడీ పర్యటన మొత్తం ఆత్మవంచన, పరనింద

(మొదటిపేజీ తరువాయి)

అలవాటుగా మారిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెబితే బాగుండేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుంచి ప్రజలు తన్ని తరిమేస్తారని కేటీఆర్ కుండబద్దలు కొట్టారు. 45 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, డిమాండ్ అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో రైల్వే రిపేర్ షాప్ పేరుతో ప్రధానమంత్రి తెలంగాణ ప్రాంతానికి ఏదో గొప్ప మేలు చేసినట్లు చెప్పడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని కేటీఆర్ తెలిపారు. యూనివర్సిటీల ఖాళీల గురించి మాట్లాడిన ప్రధాని, దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలను ముందుగా భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీల ఖాళీల భర్తీ కోసం మా ప్రభుత్వ రూపొందించిన చట్టాన్ని, బిజెపి నాయకురాలు, ప్రస్తుత గవర్నర్ తమిళసై తొక్కిపెట్టిన విషయంలో ప్రధానమంత్రి స్పందించి ఉంటే బాగుండేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థ గురించి అసత్యాలు మాట్లాడిన ప్రధానమంత్రికి, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గురుకుల విద్యార్థిపైన 1,25,000 ఖర్చుతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్న ప్రభుత్వం మాదని గుర్తుంచుకుంటే మంచిదని కేటీఆర్ హితవు పలికారు. ఆదివాసీ గిరిజనుల సంక్షేమం గురించి ప్రస్తావించిన ప్రధానమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నప్పటికీ, పార్లమెంట్ సాక్షిగా దక్కిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు వ్యవహారాన్ని కేంద్రం తొక్కిపెట్టి వేలాదిమంది గిరిజన, ఆదివాసీ యువకుల ఉన్నత విద్య అవకాశాలను మోదీ ప్రభుత్వం దెబ్బతీసిన విషయం ప్రతిఒక్క గిరిజన, ఆదివాసి బిడ్డకు తెలుసన్నారు. మోడీ కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించిన దానికంటే దారుణంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కార్యక్రమాల పైన కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో విచారణ చేపిస్తామంటూ ప్రధానమంత్రి అన్న మాటల పైన కేటీఆర్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు తాము భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఉడత ఊపులకు, పిట్ట బెదిరింపులతో కలవరపడే ప్రభుత్వం, నాయకత్వం మాది కాదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం మహాయజ్ఞంలా కృషిచేస్తామని తెలిపారు..

### పీర్జాదిగూడ పరిధిలో వరంగల్ జాతీయ రహదారిపై

# మోదీకి వ్యతిరేకంగా పోస్టర్లు





**మేడ్చల్ - ప్రభాత సూర్యుడు :** ప్రధాని మోదీ వరంగల్ పర్యటనను నిరసిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిశాయి. నేను వరంగల్.. నాది తెలంగాణ పేరుతో దారి పొడవునా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విభజన హామీలు, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఎక్కడ మోదీజీ ప్రశ్నించారు. కాగా, ఆయన పర్యటనకు వ్యతిరేకంగా ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

## ఘోర రోడ్డు ప్రమాదం- నలుగురు మృతి



**ఆదిలాబాద్ - ప్రభాత సూర్యుడు :** గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఆటోలో నలుగురు ప్రయాణిస్తున్న అక్కడికక్కడే మృతి చెందింది. ఐదుగురికి గాయాలయ్యాయి. ఇచ్చోడలో ఓ చర్చిలో తెల్లవారుజాము వరకు ప్రార్థనలలో పాల్గొని తెల్లవారుజామున 4 గంటలకు ఆదిలాబాద్‌కు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులంతా ఆదిలాబాద్ పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన వారిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న

## మహిళకు మంత్రి వేముల భరోసా

### - రూ.2లక్షల ఎల్వోసి అందజేసిన మంత్రి



**హైదరాబాద్ -ప్రభాత సూర్యుడు :** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఎస్. తనుశ్రీ కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు 2లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి...ఎల్ఓసి కాపీ ని కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. నిరుపేదలమైన మాకు కిడ్నీ చికిత్స కొరకు 2 లక్షల ఎల్వోసి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.

## ప్రతి గడపకు వైయస్సార్ పాలన అందిస్తా

**ఖమ్మం -ప్రభాత సూర్యుడు :**

పాలేరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహాన్ని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల షర్మిల ఆవిష్కరించారు. తరువాత ఆమె మాట్లాడుతూ ఇదే పాలేరు మట్టి సాక్షిగా మాట ఇచ్చా. వైఎస్సార్ పాలన పాలేరు గడ్డమీద ప్రతి ఒక్క రికీ అందిస్తా అని చెప్పా. మళ్ళీ చెప్తున్న వైఎస్సార్ పాలన ప్రతి గడపకు చేరుస్త. ఈ పాలేరు గడ్డకు నమ్మకంగా సేవ చేస్త. ప్రజా ప్రస్థానం పాదయాత్ర మళ్ళీ కొనసా గుతుంది. ఈ పాలేరు నియోజక వర్గంలోనే పాద యాత్ర కొనసాగు తుంది. అతి త్వరలోనే పాదయాత్ర ప్రారంభం అవుతుంది. 4వేల కిలోమీటర్ల ప్రస్థానం ఇక్కడే పాలేరు గడ్డ మీదనే పూర్తి చేస్తామని అన్నారు. పాలేరు లో ప్రతి గడపను కలుస్త. పాలేరు గడ్డ వైఎస్సార్ బిడ్డకు అడ్డా. మీ వైఎస్సార్ గురించి నేను ప్రత్యేకంగా చెప్ప నవసరం లేదు. ప్రతి వర్గాన్ని గుండెల్లో పెట్టుకున్న మహనీయుడు వైఎస్సార్. మంచి నాయకుడు కాబట్టే మహా నాయకుడు అయ్యాడు. ముఖ్యమంత్రి అంటే వైఎస్సార్. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు ఈ దేశానికే ఆదర్శమని ఆమెఅన్నారు.

## రోడ్డు ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ

**ఆదిలాబాద్ -ప్రభాత సూర్యుడు :**

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం ప్రాంతాన్ని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మేకల గండి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఆటోను ఎస్పీ పరిశీలించిన అనంతరం ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పి వెంట ఉట్నూర్ డిఎస్పి సి హెచ్ నాగేందర్ ఉన్నారు.

# జులైలోనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలి

### ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందం గౌడ్



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** ఎన్నికల కోడ్ రాకముందే ప్రత్యేక చొరవతో జూలై లోనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.టి.యు.టి.ఎస్ జిల్లా అద్యక్షులు బైరం హరికిరణ్ అధ్యక్షతన ద్వితీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సదానందం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని ఉపాధ్యాయులను వేర్వేర్వేరుగా చూస్తోందని పాఠశాల విద్యారంగానికి ఉపాధ్యాయుడు కీలకమని అలాంటి ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమైతే మంచి సమాజాన్ని ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.డీఈవో, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయకుండా పాఠశాల విద్యా రంగం ఉత్తమ ఫలితాలు ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపే నూతన పిఆర్సి ని నియమించి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప జేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పండిత పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు ఎల్ ఎఫ్ ఎల్ పోస్టులు మంజూరు చేయాలని, ప్రతి పాఠశాలకు స్కవెంజర్లను నియమించాలని, తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా వాలంటీర్లను నియమించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఎస్.టి.యు పూర్వ జిల్లా బాధ్యులు క్రియాశీల కార్యకర్త బ్రహ్మన్న గారి బ్రహ్మయ్య అకాల మరణం పట్ల సంతాపం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజీ భూమయ్య, కందుకూరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రవి, రాష్ట్ర కార్యదర్శికచ్చు రాజన్న, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్ రాష్ట్ర బాధ్యులు పోల్ రెడ్డి, కిషన్, జిల్లా బాధ్యులు మురళి, కిరణ్, సత్యం, తడక రమేష్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు రాజశేఖర్ రెడ్డి



**కమాన్ పూర్ - ప్రభాత సూర్యుడు :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏప్రిల్ 9 2003 నాడు మహా ప్రజా ప్రస్థానం యాత్ర మొదలుపెట్టి చేవెళ్ల నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి 1470 కిలోమీటర్ల దూరం మండుటెండల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితులను ప్రజలతో మమేకమై వారి వారి కష్టాలనే ప్రజా మ్యానిఫెస్టో గా పెట్టి అధికారంలోకి రాగానే మొదటి సంతకం తోటి ఉచిత విద్యుత్ ని అందించిన ఘనత ఆనాడు రాజశేఖరరెడ్డి దే అదేవిధంగా ప్రతి ఒక్కరికి నిలువ నీడనివ్వాలన్న ఉద్దేశంతోటి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన ఘనత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ది అదేవిధంగా పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మరియు పేద ప్రజానీకం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆనాడు టెన్షన్ విధానం కేవలం 70 రూపాయలు ఉంటే వృద్ధాప్య పెన్షన్లను పెద్ద మొత్తంలో ఫలాలు అందరికీ అందే విధంగా చేసి రెండు వందల రూపాయలకు పెన్షన్ పెంచడము 500 రూపాయల అభయా హస్తం చేయడం సకాలంలో ఆరోగ్యాన్ని అందించడం కోసం 108 వాహనాలను ప్రవేశపెట్టడం ఆహార ఆరోగ్య భద్రత విషయం కచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు తీసుకురావడం ఆరోగ్యశ్రీ కార్డును అందించడం ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనుడు గౌరవ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రాజశేఖర్ రెడ్డి పరిపాలన విధానంలో జోడెద్దుల సవారి లాగా అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఎవరెస్టు శిఖరం అంత ఉన్నత శిఖరాలలో చేర్చిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి వారు ఈనాడు మన మధ్య లేకపోయినా వారు చేసిన అభివృద్ధి ఫలాలు నేటికీ కనబడుతుండడం కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మా గుండెల్లో నిలిచిపోతారని చెప్పడం జరిగింది గౌరవ రాజశేఖర్ రెడ్డి గారికి ప్రస్తుత ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ శ్రీధర్ బాబు ని మంతిని నియోజక వర్గం అంటే ఎనలేని ప్రేమ ఉండేదని అందువల్లనే ఇక్కడ మహానీయుడు శ్రీపాద రావు పేరు మీద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజలు రెండు పంటలు పండిస్తున్నారు అంటే దానికి కారణం ఆనాడు జలయజ్ఞం పేరుతోటి శ్రీపాద ఎల్లంపల్లి ని కట్టించిన ఘనత రాజశేఖర్ రెడ్డి ని తీసుకొచ్చిన చరిత్ర శ్రీధర్ బాబు ది కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు గుర్తుచేసుకున్నారు వారి పాలన కాలంలోనే మంత్రిని నియోజకవర్గానికి సంబంధించి ఎన్నో విద్యాసంస్థలు జేఎన్టీయూ కృషి విజ్ఞాన కేంద్రం ఇంటర్ కాలేజీలు డిగ్రీ కాలేజీలు ఐటిఐ కాలేజీలు అనేక సబ్స్టేషన్లు పూర్తిస్థాయిలో మంథని నియోజకవర్గ రూపురేఖలు శ్రీధర్ బాబు రాజశేఖర్ రెడ్డి వద్దకెళ్లి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ జిల్లా కార్యదర్శులు సయ్యద్ అన్వర్ బొంపల్లి రాజయ్య కమాన్పూర్ మండలం సర్పంచులు ఖద్గం రవీందర్ తొగరి అన్నపూర్ణ అశోక్ ఆకుల ఓదెలు కమాన్పూర్ మాజీ కోఆప్షన్ ఎండి రఫిక్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంత శ్రీనివాస్ ఎంపీటీసీ శివ శంకరయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్యాల తిరుపతి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్సర్ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ఇక్బాల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగురాల శేఖర్ కోల నరేందర్ గడ్డం శీను పిడుగు శంకర్ యాదగిరి రాజయ్య మాజీ సర్పం చులు సాగి శ్రీధర్ రావు ఆడవాళ్ళ చంద్రయ్య కుందార బాబు పిడుగు నరసయ్య మాజీ ఎంపీటీసీ చొప్పరి గట్టయ్య గుండేటి శ్రీ మూర్తి ఎండి ముస్తాక్ కుక్క రవి ఎండి యూసఫ్ లల్లు చాట్ల రాయమల్లు ఇరగంటి ప్రభాకర్ ఎండి మహబూబ్ రావు ఇనగంటి నరేందర్ రావు కోలేటి రమేష్ దాసరి రాజేష్ ఎండి రహీం ఎండి లస్కర్ మంతిని రామ స్వామి కోటగిరి రాజన్న ఎండి రహీం ఎండి అహ్మద్ తుళ్ల కనకయ్య పిడుగు రమేష్ పిడుగు రాజు భోగి రమేష్ దాసరి రాజేష్ చొప్పరి తిరుపతి బూస తిరు పతి ఇరుగురాల కుమార్ మామిడి రాజు ఎజ్జ గం గయ్య అనవే నా చిన్న రవి ఎలా పోతారపు పోచ మల్లు చొప్పరి శేఖర్ పిడుగు వెంకటేష్ పిడుగు రమే ష్ షీలారపు కొమురయ్య రంగం చంద్రయ్య రామిండ్ల చంద్రమౌళి పిడుగు విష్ణువర్ధన్ జనగాం శేఖర్ కుమ్మ రి సాయి వడ్లకొండ అభిలాష్ గౌడ్ బాత్రూం శంకర్ అలుగువెల్లి రమేష్ రెడ్డి బిల్లా వెంక టేష్ పిట్టల బాలు, పిడుగు వెంకటేష్ బొంగోని వీరేశం మూఢం కొము రయ్య ఒడ్నాల శ్రీనివాస్ యాదగిరి విజయ్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర కంటి

## ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలి

### - పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు

**ఎమ్మిగనూరు - ప్రభాత సూర్యుడు :**

ఎమ్మిగనూరు పట్టణం వీవర్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ లెజర్ చికిత్స పేరుతో కంటి రోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. అదేవిదంగా ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా జన నివాసల మధ్య ఏర్పాటు చేయడం వలన నివసిస్తున్న ప్రజలు ఆసుపత్రి కు వచ్చే ప్రజల వాహనాలు రోడ్డు కు అడ్డంగా నిలపడం వలన ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు.అలాగే అర్హత లేని నర్సులతో నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో ప్రైవేట్ వైద్యశాలల రోగులకు వసతులు కల్పించకుండా ఇష్టానుసారంగా రోగుల నుండి దోచుకుంటున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాలపై చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో దశల వారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు, నాయకులు రామకోటి,బీమేష్, సోమునాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం.. ముక్కు కోల్పోయని చిన్నారి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో దారుణం చోటు చేసుకుంది. 20 రోజుల శిశువుకు ముక్కుకు ఇన్‌ఫెక్షన్ సోకిందని వైద్యం చేయగా.. చివరకు ముక్కే లేకుండా పోయింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ చిన్నారి ముక్కు కోల్పోయాడంటూ తల్లిదండ్రులు వాపోయారు. ఇదేమని డాక్టర్లను ప్రశ్నిస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని చెప్పటంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళకు దిగారు. దీంతో ఆసుపత్రి ఎదుట ఉద్రిక్త వావాతావరణం చోటు చేసుకుంది. న్యాయం చేయాలంటూ బాధితాలు పోలీసులను ఆశ్రయించారు.హైదరాబాద్ ఓల్డ్‌సిటీ కాలాపత్తర్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్, హర్షన్నుస్సా ఖాన్ దంపతులు. వీరికి చాలా కాలంగా పిల్లలు పుట్టలేదు. దాదాపు 13 ఏళ్ల నిరీక్షణ తరువాత జూన్ 8న హైదర్‌గూడలోని ఫెర్నండెజ్ హాస్పటల్‌లో మగబిడ్డ జన్మించాడు. పాపకు బ్రీతింగ్ ప్లాబ్లం ఉందని.. అదేరోజు ఎన్‌ఐసీయూలోకి తీసుకువెళ్లారు. పదిరోజుల తర్వాత తల్లిదండ్రులకు బిడ్డను చూపించగా.. ముక్కు నల్లబడినట్లు గుర్తించారు. చికిత్స కోసం 18 వేల విలువైన ఆయింట్‌మెంట్ తెప్పించారు.ఇటీవల మరోసారి పాపను చూడగా.. నల్లగా మారిన భాగం ఊడిపోయి ఉండటాన్ని తల్లిదండ్రులు గమనించారు. ప్రతి రోజు 35 వేలు చొప్పున ఆసుపపత్రి ఛార్జీలు వసూలు చేశారన్నారు. ఇప్పటి వరకు అప్పు చేసి 5 లక్షల బిల్లు చెల్లించానని వాపోయాడు. డాక్టర్లనేని ఆరోపించారు. ఈ ఘటనపై స్పందించిన డాక్టర్లు.. ఏడాది తర్వాత ముక్కును సరిచేసే ప్రయత్నం చేస్తామన్నారు. పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ సర్జరీ చేయాలంటే 10 సంవత్సరాల తర్వాత వీలవుతుందని చెప్పారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215